

## తమ్మిడి కుంట వద్ద భారీ
# మానవ హారం

- సుమారు ఏడు వేల మందితో కార్యక్రమం
- పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు స్థానిక నాయకులు
- జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చైతన్య యాత్ర
- చెరువులు కాపాడితేనే భవిష్యత్ కాపాడతాం
- పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

10 లో

DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, నవంబర్ 19, 2025



# ఆపరేషన్ హిడ్మా సక్సెస్

**మారేడు గొండ అడవుల్లో హిడ్మా హతం**

- ఊపిరిపీల్చుకున్న భద్రత బలగాలు
- గల్లంతు అవుతున్న మావోయిస్ట్ ఆనవాళ్లు
- దండకారణ్యంలో తుపాకుల మోత
- హిడ్మాపై విరుచుకపడ్డ స్పెషల్ పోలీసులు
- మారేడుపెల్లి అడవుల్లో ఎన్ కౌంటర్
- హిడ్మాను చుట్టుముట్టి కురిపించిన తుపాకి గుండ్లవర్షం
- హతమైన హిడ్మా భార్య, మరొక ముగురు మిలట్రీ సభ్యులు
- కన్నీరు పెట్టిన కాకులు దూరని కారడవులు

2 లో

నిన్నటి వరకు పచ్చటి చెట్లు పక్షుల కేరింతలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న దండకారణ్యం సోమవారం నుండి అలజడి మొదలైంది. ఈ అలజడి మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా లక్ష్యంగా సాగింది తుపాకీ తూటాలకు హిడ్మా హతమయ్యాడు. ఆపరేషన్ కగార్ పేరుతో మొదలైన ఆపరేషన్ హిడ్మాను తుది ముట్టించి అంతిమ దశకు చేరుకుంది అనే అనుకోవాలి. మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోవడం ఒక వైపు.. ఎన్కౌంటర్ లో మరణించడం మరో వైపు జరిగి మావోయిస్ట్ పార్టీ పూర్తిగా కనుమరుగయ్యేంతవరకు అటు కేంద్ర బలగాలు కానీ ఇటు హోంశాఖ ఆగే పరిస్థితి లేకుండా చేసిన ఆపరేషన్ అటు పోలీసులు ఇటు కేంద్ర హోంశాఖ సఫలీకృతమయ్యారు. మొత్తానికి మావోయిస్ట్ల ఏరివేతలో భాగంగా అగ్రనాయకులను కోల్పోయిన మావోయిస్ట్ పార్టీ బలహీన పడింది. మావోయిస్ట్ కార్యకలాపాలలో చురుకుగా ఉన్న నాయకులను ఒక్కొక్కరిని హతమార్చి మావోయిస్ట్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుంది.

- ఏటూరునాగారం క్రైం బ్యూరో, (డిడి 9 వార్త)

# ఇసుక లారీలు నిలిపివేయాలని ఆందోళన

- భద్రాద్రి జిల్లాల ఇసుక లారీలు వెంకటాపురం మళ్లించడం పై అభ్యంతరం
- మళ్లీ మొదలైన ఇసుక లారీల స్వైర విహారం ....
- గోదావరి నది తీరాన జీవించడమే మేము చేసిన పాపమా..?
- ఇసుక లారీల పై రగిలిన ఆగ్రహ జ్వాల..
- వెంకటాపురం మండలంలో రోడ్డు పై బైఠాయింపు
- ఐదు కిలోమీటర్ల మేరా నిలిచిపోయిన ఇసుక లారీలు

4 లో



గత నెల రోజులగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇసుక ర్యాంపుల ఇసుక లారీలు.. ములుగు జిల్లా నుంచి కాకుండా వారికి సంబంధించిన భద్రాచలం రోడ్డు మీదగా హైదరాబాద్ చేరుకోవాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లారీలు అటువైపు నుంచే ప్రయాణం సాగించాయి. మళ్లీ వారం రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం రాంపులకు చెందిన వేలాది లారీలు వెంకటాపురం చెర్ల మండలాల మీదుగా ప్రయాణాన్ని మొదలు పెట్టాయి.. ఆగ్రహించిన ప్రజలు అసలు ఆ జిల్లాకు చెందిన ఇసుక లారీలు మా ప్రాంతం మీదుగా వెళ్లడానికి అనుమతి ఎలా ఇచ్చారు అని.. ఆగ్రహంతో మంగళవారం అలుబాకలో రోడ్డుపై బైఠాయించి ఇసుక లారీలను అడ్డుకోవడం జరిగింది.

వెంకటాపురం (నూగురు) డిడి 9 వార్త

## భద్రాద్రి జిల్లాకు సీఎం రాక


- మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవం
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు

5 లో

## మేడారంలో ఈసారి ఐటీడీఏకు ఏవి బాధ్యతలు?

- ఇందుకు ఎవరిదో లోపం.. జాతరకు శాపమేనా?
- ప్రభుత్వం ముందు చూపు కొరవడిన నిధులకేటాయింపు

3 లో



# ఆపరేషన్ హిడ్మా సక్సెస్

## మారేడు గొండ అడవుల్లో హిడ్మా హతం



- ఊపిరిపీల్చుకున్న భద్రత బలగాలు
- గల్లంతు అవుతున్న మావోయిస్ట్ ఆనవాళ్లు
- దండకారణ్యంలో తుపాకుల మోత
- హిడ్మాపై విరుచుకపడ్డ స్పెషల్ పోలీసులు
- మారేడు పెల్లి అడవుల్లో ఎన్ కౌంటర్
- హిడ్మాను చుట్టముట్టి కురిపించిన తుపాకి గుండ్లవర్షం
- హతమైన హిడ్మా భార్య, మరొక ముగురు మిలట్రీ సభ్యులు
- కన్నీరు పెట్టిన కాకులు దూరని కారడవులు

**ఏటూరునాగారం క్రైం బ్యూరో, నవంబర్ 18 (డిడి 9 వార్త) :** ఎట్టకేలకు హిడ్మాను అనుకున్నట్లుగానె పోలీసు బలగాలు చుట్టు ముట్టి మట్టుబెట్టాయి, దండకారణ్యంలో నాలుగువైపుల మిలట్రిటీమ్ మకాంవేసి ఉన్నగుట్టల ప్రాంతాన్ని పసిగట్టి తుపాకుల గుండ్లవర్షం కురిపించి ఎన్ కౌంటర్ చేసినట్లు చత్తీష్ గడ్ ,ఓడిశా పోలీసు ఉన్నతాది కారులు వెల్లడించారు, ఎన్నో ఏండ్లుగా కేంద్రం,చత్తీష్ గడ్ ,ఓడిశా ప్రభుత్వాలు ఎదిరిచూస్తున్న హిడ్మాను తుపాకితూటాలకు మారేడుపెల్లి అడవుల్లో ఎన్ కౌంటర్ చేసిహతమార్చారు, అతనితొపాటు అతనిబార్య ఉన్నట్లు పోలీసువర్గాల ద్వారతెల్సింది, ఈ ఎన్ కౌంటర్ లో హిడ్మా, దేవి, మల్లు, కమ్లు, లక్మ , వీల్లు మిలట్రీ సబ్యులు యాక్షన్ టీమ్ హతమయ్యారు,



### మారేడు పెల్లి అడవుల్లో ఎన్ కౌంటర్ లొ హతం

చత్తీష్ గడ్ ,ఓడిశా సమీపంలొని మారేడుపెల్లి అడవుల్లో హిడ్మా ఉన్నట్టు పసిగట్టిన పోలీసు దళాలు తుపాకుల గుండ్లవర్షం కురిపించినట్లు, ఇరువర్గాల మద్యన హోరాహోరిగా కాల్పులు జరిగినట్లు పోలీసువర్గాలు వెల్లడిస్తున్నాయి, ఎన్నో ఎండ్లుగా ఎదురుచూసిన మావొయిస్టు కేంద్రకమిటి నేత హిట్ లీస్తు హిడ్మా ఎట్టకేలకు పోలీసులకు దొరికాడు, ఇరువర్గాల మద్యహోరాహోరి కాల్పులు చోటుచేసుకుని హతమైనట్లు తెల్సింది, అటువైపునుంచి కాల్పులు ఆగిపోయినట్లు తెలవడంతొ అడవుల్లొ గాలించితె అయిదు మృతదేహలు చెల్లా చేదురుగా పడి ఉన్నట్లు గమనించారు, వాటిమృతదేహలను గుర్తించి వెల్లడించారు,

### మిగతా వాల్లపయనమోటో ?

హిట్ లిస్టు హిడ్మాను హతమర్చి కేంద్ర,,రాష్టాలు పగతీర్చుకున్నట్లుంది, మావొయిస్టు పార్టీలొ మిగిలిన వాల్లలొ భయం గుబులు పుట్టిస్తుంది. మిగతావాల్ల పయనమోటో? అనెది ప్రశ్నార్ధకంగా మారింది,, అంచెలంచెలుగా వరుస ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి, ఇందులో కేంద్రం హోంశాఖ మంత్రి హెచ్చరించినట్లుగానె, జరిపిన ఎన్ కౌంటర్లలో ముఖ్యులు నేలకొరిగారు, ఇకమిగిలింది హిడ్మా, ఆజాద్ అలియాస్ కొయ్యడ సాంబయ్య, పస్రాసమిపంలొని మొద్దులగూడెం, తాడ్వాయి మండలం కాల్వపెల్లిగ్రామస్తుడు బడే చొక్కారావు దామెదర్ రాష్టకార్యదర్సి మిగిలారు, ఇందులో ఆజాద్ లొంగిపోయినట్లు తెల్సుంది,



### గుబులు పుట్టిస్తున్న హిడ్మా ఎన్ కౌంటర్

దండకారణ్యంలొ చొటుచేసుకున్న భీకర ఎన్ కౌంటర్ సంఘటన తెలంగాణారాష్ట వ్యాప్తంగా గుబులుపుట్టిస్తుంది, ముఖ్యంగా వరంగల్ ఉమ్మడిజిల్లాలొ సంచలనం కలిగించింది ఈజిల్లాలు ఉలిక్కిపడ్డాయి మావొయిస్టులకు పెట్టనిపేరుగ ఉన్నట్టువంటి ములుగుజిల్లాలోని వెంకటాపురం కర్రెగుట్టలు ఖాళీ అయినట్లు కనిపిస్తుంది మావొయిస్టుల బండాగారంగ పిలువబడె ఈ గుట్టలు పోలీసులతొ తెల్లారీపోయాయి.









# మేడారంలో ఈసారీ ఐ టి డి ఏ కు ఏవి బాద్యలు..?

- ఇందుకు ఎవరిదో లోపం జాతరకు శాపమేనా?
- ప్రభుత్వం ముందు చూపు కొరవడిన నిధులకేటాయింపు,,
- గతంలో ఐ టి డి ఏ ఆద్వర్యంలో నైన పరశీలన బాధ్యతలు ఇచ్చేది,
- పనులన్నీ ఏకచక్రాదిపత్యంలో సాగుతున్నాయా? సందేహలు,

**ఏటూరునాగారంఏజెన్సీ నవంబర్ 18(డిడి9 వార్త)**




మహజాతర సందర్బంగా మేడారం లొ ఈసారీ నడిచే మహజాతరకు ఐ టి డి ఏ కు బాధ్యతలు ఏవి? అనెసందేహలు వస్తున్నాయి, ఇందుకు ఎవరిదో లోపం జాతరపనుల్లొ బాగస్వాములను చేయ కపోవడం శాపంగానె మిగులుతుందనె ఆరోపనలువస్తున్నాయి, గిరిజనులు జాతరగా వెలుగొందుతుంది, గతంలొ మునుపెన్నడు కూడ జాతరపనుల్లొ ఐటి డి ఏ పీ ఓ ను బాగసాములను చేసెది, పనులు ప్లాట్లకేటాయింపు ఉండేది వ్యాపారులు ఏర్పాటుచేసె స్థలాలకు ప్లాట్లను కేటాయించె విధంగా కళ్యాణమండపం నుంచి హరితా హోటల్ క్రాస్ దాక రోడ్డుకు ఇరువైపుల భూమిని ప్లాట్లు చేసి ప్లాటుకింత డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసెది, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది, ఈసారే మాత్రం జాతర కు బాద్యలు ఇవ్వకపోవడం అద్దంపట్టినట్లుగా కనిపిస్తుంది, ఇప్పుడా భుమి ప్రవేటువ్యక్తులు దళారులగా అవతారమెత్తి సోమ్ముచేసుకుంటున్నారు. లక్షలాదిరూపాయలు ఆదాయం జాతరలొ ప్యభుత్వం కొల్పోతుంది, ఈవిషయంపై ఎవరుదృష్టిపెట్టడం లేదంటున్నారు, దళారుల అవతారమెత్తి ప్లాట్లబిజినెస్ వ్యాపారంగా మారిందనె విమర్సలు వస్తున్నాయి, ఐ టి డి ఏ కు రెవిన్యూ అధికారుల ఆద్వర్యంలొ అప్పగిస్తె ఆదాయం పోకుండా పటిష్ట చర్యలు తీసుకునెందుకు అవకాశం ఉండేది, కాని వచ్చేమాట జాతర నిర్వహనలొ ఐ టి డి ఏ బాగసామ్యాన్ని పట్టించుకోక పోవడం ఏమాత్రం బాగాలేదనె విమర్సలు వెలువెత్తున్నా యి, గిరిజనుల అభివృద్దికోసం నెకొల్పిన ఆ కార్యాలయ పరిపాలన ను కూడపట్టించుకోవడం లేదు పాలకులు పట్టించుకోక పోవడం కాదుకథా ఆ ఊసేత్త డం లేదంటున్నారు,,ఏమాత్రం సమంజసంగా లేదంటున్నారు. ఐ టి డి ఏ అధికారులు మేడారం లొ ఉన్నతాదికారులు కనుపించక పోవడంతొ ఈసారీ పట్టించుకోలేదు.

**ఈపాపం ఎవరిదొ ఆదాయం రాబడికి శాపమే,,!!**

ఈపాపం ఎవరిదో కానికి మేడారం జాతరలొ ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాబడి శాపంగా మారుతుందని భహిర్గతంగా తేటతెల్లంగా కనిపిస్తుంది, రెండు,మూడుజాతర్ల నుంచి ఐటి డి ఏ అద్వర్యంలొ పనులుపరశీలన తగ్గిస్తూ వస్తున్నారు. పీ ఓ కు బాధ్యతలు ఇస్తు ప్రతీ సమీక్షలొ పాల్గొని మంత్రులకు ఉన్నతాదికారులకు సేవలందించే విధంగా అదికారులు, సిబ్బంది సేవలందించేది, పీ ఓ నే ముందుండి నడిపించేది. అలాంటిది ఆ ఊసెత్త కుండా రెవిన్యూశాఖ ను ఇన్ వాల్యువు చేస్తున్నారు, అనేది గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నారు, మా గిరిజనజాతరలో ఐటిడి ఏ నిర్వహన బాద్యతలను తప్పించిన ఏమాత్రం బాగాలేదనె విమర్సిస్తున్నారు. ఇందులొ రెవిన్యూ అధికారుల పెత్తనం ఏందనే సంఘాలు అంటున్నాయి, గిరిజన సంఘాల బాగసామ్యం ఎక్కడా కానరావడం లేదనె ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.జాతరలొ కల్యాణ పంపడం ముందునుంచి తాత్కాలిక దుకాణాలను హరితాహోటల్ దాక తొలగించేది,ప్రభుత్వభుమిలొ షాపులను ఏర్పాటుచేయవద్దని, ఆభూమిలొ ఐటిడి ఏ పీ ఓ ఆద్వర్యంలొ అధికారులు ప్లాట్లుగా ముగ్గులు పోసి ప్లాటుకు తగినట్లు గుంట ,అరగుంట, 5 గుంటలు గా ప్లాట్లకు వేలం పాట వేస్తె షాపులు వేసెవాల్లు గొనుగోలుకు డబ్బులు చెల్లించి తీసుకుని షాపులను పెట్టుకునేది, లక్షలాది రూపాషలు ఆదాయం వచ్చేది.. కాని రెండు,మూడు జాతరకు నుంచి ఆ ఊసేలేకుండా చేశారు. అంతాదళారుల రాజ్యం నడుస్తుంది ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోతుంది, జాతరలొ ఐటిడి ఏ కు బాధ్యతలు ఇవ్వాలని సంఘాలు కోరుతున్నాయి. ఆదాయం రాకుండా శాపంగా మారిందంటున్నారు.



# ఏజెన్సీని వణికిస్తున్న చలి

- రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- కనిష్టం 11 డిగ్రీలు గరిష్ట 30 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- ఉదయం బయటికి రావాలంటే జంకుతున్న జనం

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు ఏజెన్సీ ప్రాంతాన్ని చలి వనికిస్తుంది. గత నాలుగు రోజులుగా ఊహించని రీతిలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత అధికం అయింది. పిల్లలు వృద్దులు చలి తీవ్రత కారణంగా నానా యాతన పడుతున్నారు. ఉదయం వేళలో ఇళ్ల నుంచి బయటికి రావాలంటే జంకుతున్నారు. ఉదయము 8 గంటల తరువాతనే ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి నెలకొంది. అలాగే సాయంత్రం నాలుగున్నర దాటిందంటే రోడ్లపై ఎవరు చలి కారణంగా తిరగడం లేదు. జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీల సెంటిగ్రేడ్ల నుండి గరిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి. గత వారంతో పోలిస్తే ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతున్నాయి. ఏజెన్సీ రహదారుల పైన దట్టమైన పొగ మంచు కురుస్తుండడంతో వాహన ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రాత్రిపూట ఉదయం పూట వాహనాలు నడపరాదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చలి తీవ్రతను తట్టుకోక ప్రజలు చలిమంట వేసుకొని సేద తీరుతున్నారు. ఈ వర్షాకాలం సీజన్లో ఇప్పటివరకు కూడా వర్షాలు కురుస్తుండడం చలి తీవ్రత పెరగడానికి ప్రధాన కారణంగా తెలుస్తుంది.

# పంచాయతీ ఆశలు చిగురిస్తున్నాయి

- పల్లెల్లో మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి
- సర్పంచ్ టికెట్ ఆశావహుల్లో మొదలైన సందడి
- అనుచరులను కూడగట్టుకుంటున్న ఆశావహులు
- రిజర్వేషన్లు పాతవ కొత్తవా తేలక సందిగ్ధం

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైందని చెప్పవచ్చు. ములుగు జిల్లాలో 171 గ్రామపంచాయతీలో పంచాయతీ ఎన్నికలకు టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో మంత్రులు ముఖ్యమంత్రి సమావేశమై పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయానికి వచ్చారు. దీనితో రిజర్వేషన్లు పరంగా కనిష్టంగా 42 శాతం గరిష్టంగా 60 శాతం ఇద్దామని ఆలోచన చేసినట్లుగా తెలుస్తుంది. డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం చేసిన నేపథ్యంలో మరో 10 రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్నది. ప్రస్తుతం అమలులో 23% బీసీ రిజర్వేషన్ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం లోపు ఉండేలా గ్రామాల వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని కమిషన్ ను ప్రభుత్వం కోరుతుంది. రిజర్వేషన్ల ఖరారు చేయడానికి మరో వారం రోజులు సమయం పడుతుంది అని తెలుస్తుంది రిజర్వేషన్ల జాబితా అందిన మూడు రోజులు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి ముందుగానే సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని యోజనలో ప్రభుత్వం ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులు వాపస్ పోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సర్పంచ్ ఎన్నికలు తర్వాతనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించనున్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీలు గెలుపు గుర్రాలని అభ్యర్థిగా నిర్ణయించాలని ఆలోచనలు ఆయా రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒకవేళ రిజర్వేషన్ అమలు కచ్చితంగా తెలియకుంటే పాత రిజర్వేషన్ ప్రకారంగానే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం వివచిస్తున్నట్లుగా తెలుస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు తెలిసింది. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల ఆమోదం తెలిపినట్లుగా మంత్రివర్గం భావిస్తుంది. జిల్లాలో మొత్తం 171 గ్రామ పంచాయతీ మేడంతో ఆయా గ్రామాలలో సర్పంచి టికెట్ ఆశిస్తున్నా ఆశావాహుల్లో సందడి మొదలైంది. అప్పుడే సర్పంచ్ టికెట్ ఆశిస్తున్న వారు తమ మద్దతుదారులను మచిక చేసుకుంటున్నారు. అయితే రిజర్వేషన్ల విషయంలో ఏర్పడ్డ అంతరాయం కారణంగా రిజర్వేషన్లు క్లియర్ అయిన తర్వాతనే టికెట్ అడగాలని ఆలోచనలో మరి కొంతమంది ఉన్నట్లుగా తెలుస్తుంది. ఏది ఏమైనా మరో 20 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలు పూర్తి కానున్నాయి.

# మేడారం అమ్మవార్లకు అగ్ర తాంబూలం..!!

- ముస్తాబవుతున్న గద్దెలు,ప్రహరీ గోడ పనులు,,
- మూహుర్తానికి ముందుగాసీతక్క,కలెక్టర్,పూజారి జగ్గారావు పూజలు చేసె,,
- కలెక్టర్ దివాకర్ ,ఎస్పి శబరీష్ హర్షం వ్యక్తం చేసె,,
- నేడు ప్రహరీ పై స్తాంబాలు నిలబెట్టడం,,,

**ఏటూరునాగారం క్రైం బ్యూరో నవంబర్ 18 (డి డి 9 వార్త)**

మహజాతర పనుల్లొ బాగా మేడారం దేవతలైన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు అగ్రతాంబూలం సమర్పించారు, గద్దెలను ఆదునీకరించె దిశగా పనులు చేపట్టారు గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపనులు పురోగతిలోకి వచ్చాయి, దీంతొ పాటుగా ప్రహరీగోడ పనులుకూడ పూర్తయినాయి ఆర్ అండ్ బి అధికారులు ఈ ఈ పనులపై ఎక్కవగా శ్రద్దచూపడం ఆయనకు చేదోడు, వాదోడుగా డి ఈ లు ,ఏ ఈ లు దోహదపడుతున్నారు, జాతరపనుల్లొ ఇవిముఖ్యంగా చేస్తున్నారు భక్తులకు మొక్కులు సమర్పించె దేవతలు






**సమ్మక్క-సారలమ్మ గద్దెల పనులు,,!!**

సమ్మక్కసారలమ్మ దేవతల గద్దెలను అభివద్ధి చేసెందుకు రెండురోజుల కిందట పునాదులు తీశారు, దీంతొ గద్దెలపనులు అనుకున్న విధంగా చేస్తున్నారు. ప్రభుత్వం కూడ భక్తులకు అనుగుణంగా పనులుచేస్తున్నారు. ఈ పెద్దదేవతల గద్దెలపనులు ప్రారంభించారు, మొదటి దశలొ పనులు పూర్తికావడంతో అధికారులు, మంత్రి సీతక్క తోపాటు పొంగులేటి, కొండసు రేఖ కలెక్టర్, ఎస్పీ ఉపిరిపీల్చుకున్నారు మిగతావి కూడతొందరలోనే పూర్తవుతాయనే దీమాలొ ఉన్నారు. ఏది ఏమైన వచ్చేమాట జాతరకు ప్రభుత్వ సంకల్పం, సీతక్క అనుకున్నట్లు గద్దెలపనులు, రోడ్లవిస్తరణ శాశ్వతంగా చేపట్టాలనే నిశ్చయం అనుకూలించింది,

**నేడు ప్రహరీపై స్తంబాలు నిలబెట్టడం,,!!**

మేడారంలొ జాతరపనుల్లొ బాగంగా ప్రహరీగోడ పనులు పూర్తయినాయి, బబుధవారం ప్రహరీగోడపై స్తంబాలను నిలబెట్టనున్నారు. అందుకుగాను ఓకరోజు ముందుగానే మంత్రీసీతక్క, కలెక్టర్ ,ఎస్పీ ,,పూజారుల సంఘం అద్యక్షుడు జెగ్గారావు పూజలుచేసి కొబ్బరికాయలు కొట్టారు, అఅపనులు ప్రారంబం చేయనున్నారు. పనులు పూర్తిదశకు రావడంలొ ఆర్ అండ్ బి అధికారుల కృషి ఎంతొ ఉందని మంత్రిసీతక్క, ప్రశంసించారు, కలెక్టర్ ఎస్పీ అభినందించారు,



# ఈనెల 20వ తారీకు జరిగే బస్సు జాతను జయప్రదం చేయండి

- **సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డి అంజాద్ పాషా**

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో:**

ములుగు జిల్లాలోని ములుగు మల్లంపల్లి మండలాల, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమావేశాలు. ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, మల్లంపల్లి మండల సహాయ కార్యదర్శి శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాలకు భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భముగా భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో బస్సు జాత ఈనెల 20వ తేదీ నా ములుగు మల్లంపల్లి కేంద్రాలకు వస్తున్న సందర్భంగా ములుగు మల్లంపల్లి మండల ప్రజానీకం మరియు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

....కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఏర్పడిన తర్వాత సంపూర్ణ స్వాతంత్రం కోసం స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత ప్రజానీకం కొరకు అనేక వర్గ సామాజిక పోరాటాలను నిర్వహించి ప్రజాపయోకరమైన ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం అటవీ హక్కుల చట్టం భవనిర్మాణ కార్మిక చట్టం. అనేక కార్మిక చట్టాల కోసం మరియు అమలు కోసం సుదీర్ఘ ప్రజా ఉద్యమాలను నిర్వహించిందన్నారు. కావున 20వ తారీకు జరిగే బస్సు జాతాలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు. మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు. జక్కుల ఐలయ్య ఎల్ రామన్న మేకల బిక్షపతితో మల్లయ్య, రవి, వెంకటేష్, నక్క శ్రీను, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరు వివక్ష విడనాడాలి

- **లక్ష్మీదేవి పేట విపిఓ బాలయ్య**

**డి డి 9 వార్త, వెంకటాపూర్ :**

వ్యక్తుల పట్ల వివక్ష లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు మెలగాలని లక్ష్మీదేవి పేట విలేజ్ పోలీస్ ఆఫీసర్ బాలయ్య అన్నారు. సివిల్ రైట్స్ డేని పురస్కరించుకొని మంగళవారం లక్ష్మీదేవి పేట గ్రామంలో జరిగే సంస్థలో ఆయనతోపాటు హెడ్ కానిస్టేబుల్ ప్రసాదు హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు శ్రీనివాస్, సంపత్, సమ్మయ్య తదితరులున్నారు.

# పంచాయతీ ఆశలు చిగురిస్తున్నాయి...

- **పల్లెల్లో మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి**
- **సర్పంచ్ టికెట్ ఆశావహుల్లో మొదలైన సందడి**
- **అనుచరులను కూడగట్టుకుంటున్న ఆశావహులు**
- **రిజర్వేషన్లు పాతవ కొత్తవా తేలక సందిగ్ధం**

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైందని చెప్పవచ్చు. ములుగు జిల్లాలో 171 గ్రామపంచాయతీలో పంచాయతీ ఎన్నికలకు టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో మంత్రులు ముఖ్యమంత్రి సమావేశమై పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయానికి వచ్చారు. దీనితో రిజర్వేషన్లు పరంగా కనిష్టంగా 42 శాతం గరిష్టంగా 60 శాతం ఇద్దామని ఆలోచన చేసినట్లుగా తెలుస్తుంది. డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం చేసిన నేపథ్యంలో మరో 10 రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్నది. ప్రస్తుతం అమలులో 23% బీసీ రిజర్వేషన్ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం లోపు ఉండేలా గ్రామాల వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని కమిషన్ ను ప్రభుత్వం కోరుతుంది. రిజర్వేషన్ల ఖరారు చేయడానికి మరో వారం రోజులు సమయం పడుతుంది అని తెలుస్తుంది రిజర్వేషన్ల జాబితా అందిన మూడు రోజులు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి ముందుగానే సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని యోజనలో ప్రభుత్వం ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులు వాపస్ పోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సర్పంచ్ ఎన్నికలు తర్వాతనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించనున్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీలు గెలుపు గుర్రాలని అభ్యర్థిగా నిర్ణయించాలని ఆలోచనలు ఆయా రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒకవేళ రిజర్వేషన్ అమలు కచ్చితంగా తెలియకుంటే పాత రిజర్వేషన్ ప్రకారంగానే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం వివచిస్తున్నట్లుగా తెలుస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు తెలిసింది. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల ఆమోదం తెలిపినట్లుగా మంత్రివర్గం భావిస్తుంది. జిల్లాలో మొత్తం 171 గ్రామపంచాయతీ మేడంతో ఆయా గ్రామాలలో సర్పంచి టికెట్ ఆశిస్తున్నా ఆశావాహుల్లో సందడి మొదలైంది. అప్పుడే సర్పంచ్ టికెట్ ఆశిస్తున్న వారు తమ మద్దతుదారులను మచిక చేసుకుంటున్నారు. అయితే రిజర్వేషన్ల విషయంలో ఏర్పడ్డ అంతరాయం కారణంగా రిజర్వేషన్లు క్లియర్ అయిన తర్వాతనే టికెట్ అడగాలని ఆలోచనలో మరి కొంతమంది ఉన్నట్లుగా తెలుస్తుంది. ఏది ఏమైనా మరో 20 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలు పూర్తి కానున్నాయి.

# ఇసుక లారీలు నిలిపివేయాలని ఆందోళన

- **భద్రాద్రి జిల్లాల ఇసుక లారీలు వెంకటాపురం మళ్లించడం పై అభ్యంతరం**
- **మళ్లీ మొదలైన ఇసుక లారీల స్వైర విహారం ....**
- **గోదావరి నది తీరాన జీవించడమే మేము చేసిన పాపమా..?**
- **ఇసుక లారీల పై రగిలిన ఆగ్రహ జ్వాల..**
- **వెంకటాపురం మండలంలో రోడ్డు పై బైఠాయింపు**
- **ఐదు కిలోమీటర్ల మేరా నిలిచిపోయిన ఇసుక లారీలు...**

**నవంబర్ 18 డిడి 9 వార్త**
**వెంకటాపురం (నూగురు).**

మళ్లీ మొదలైన ఇసుక లారీల స్వైర విహారానికి కోపోద్రోక్తులైన వెంకటాపురం మండల ప్రాంత ప్రజలు రోడ్డుపై బైఠాయించిన సంఘటన వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో జరిగింది.. వివరాల్లోకి వెళితే గత నెల రోజుల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన ఇసుక ర్యాంపుల ఇసుక లారీలు.. ములుగు జిల్లా నుంచి కాకుండా వారికి సంబంధించిన భద్రాచలం రోడ్డు మీదగా హైదరాబాద్ చేరుకోవాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లారీలు అటువైపు నుంచే ప్రయాణం సాగించాయి. దీంతో చర్ల వెంకటాపురం మీదుగా ప్రయాణం సాగించే ఇసుక లారీల సంఖ్య గణనీయంగా తగ్గింది. దీనివల్ల రోడ్లపై రద్దీ కొంతమేర తగ్గి, ప్రజలు ప్రయాణం చేయడానికి కొంత వెసులుబాటు కలిగింది. మళ్లీ వారం రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం రాంపులకు సంబంధించిన వేలాది తక లారీలు వెంకటాపురం చెర్ల మండలాల మీదుగా ప్రయాణాన్ని మొదలుపెట్టాయి.. దీంతో ఈ ప్రాంత రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.. రోడ్లతోపాటు విపరీతమైన దుమ్ము దూళితో, ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు..దీనిపై ఆగ్రహించిన ప్రజలు అసలు ఆ జిల్లాకు సంబంధించినటువంటి ఇసుక లారీలు మా ప్రాంతం మీదుగా వెళ్లడానికి అనుమతి మళ్లీ ఎలా ఇచ్చారు అని .. ఆగ్రహంతో మంగళవారం నాడు ఆలుబాకలో రోడ్డుపై బైఠాయించి ఇసుక లారీలను అడ్డుకోవడం జరిగింది. రేపటి నుంచి ఇసుక లారీలను ఆపకపోతే దశలవారీగా ఉద్యమాలను చేస్తామని ఈ సందర్భంగా అక్కడ ప్రజలు తెలియజేయడం జరిగింది. ప్రశాంతమైన గోదావరి ప్రాంతంలో జీవించడమే మేము చేసిన పాపమా అని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి అధికలోడుతో వచ్చే ఇసుక లారీ వలనే మా మండలంలో గల యాకన్నగూడెం వంతెన కూలిపోయిందని.. ఇప్పటికీ దాన్ని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టలేదని.. ఇసుక రాంపుల మాఫియా వంతెన కింద నుంచి సొంతంగా రోడ్డు నిర్మించుకొని మరి ఇసుక లారీలను ఈ ప్రాంతం మీదుగా తరలిస్తున్నాయని.. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలను మొదటి నుంచి అధికారులు, మంత్రులు, ప్రాంత ఎమ్మెల్యే చిన్నచూపు చూస్తున్నారని.. ఈ ప్రాంతంలో నివసించే వారిని .. అసలు ప్రజలుగా గుర్తించడం లేదని.. ఈ 50 కిలోమీటర్ల రోడ్డు కేవలం ఇసుక లారీలకే అధికారులు ..కేటాయించారా.. అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియా సొంతంగా రోడ్డు నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చిన



అధికారులకు ఈ ప్రాంత సమస్యలు కనబడడం లేదని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చడానికి తక్షణం 30 లక్షలు కేటాయించి రోడ్లను బాగు చేయించిన ఈ ప్రాంత ఎమ్మెల్యేకి వెంకటాపురం మండలంలో.. కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనలు, దుమ్ము ద్వారా నాశనం అవుతున్న పంటలు, క్షీనిస్తున్న ప్రజల ఆరోగ్యాలు కనపడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలపై అధికారులు ఈ ప్రాంత ఎమ్మెల్యే, మంత్రులు దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో దశల వారి ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.





# భద్రాద్రి జిల్లాకు సీఎం రాక

- మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవం
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు..
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని చెప్పారు. డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూల మైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం**

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్లు,వసతులు,పార్కింగ్,రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్**


మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాధి జిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య, పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని సరిచేసిన అధికారులు

- డి డి 9 వార్త కథనానికి స్పందన



**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని లక్ష్మి నగర్ కాలనీలో ఇంటి వైపు ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని అధికారులు సరి చేశారు. గత రెండు నెలలుగా పరిష్కారం కానీ సమస్యను ఇంటి యజమాని వెంకట్ డి డి 9 వార్త దృష్టికి తీసుకురాగా ఇటీవల వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. స్పందించిన ఏఈ రవి, లైన్మెన్ రవి లు మంగళవారం విద్యుత్ స్తంభాన్ని సరిచేసి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## కాంగ్రెస్ డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు ప్రజా ప్రతినిధులా?

- డివిజన్ ఇన్‌ఛార్జ్‌ల చేత చెక్కుల పంపకం ఎందుకు?
- రెవెన్యూ అధికారులు చట్టానికి లోబడి పని చేయాలని బీజేపీ నేత హనుమంత్ గౌడ్ డిమాండ్



**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

రామగుండం నియోజకవర్గంలో ప్రజాస్వామ్య విధానాలు పక్కనబెట్టి కాంగ్రెస్ నాయకుల ఆధిపత్యం కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేర్గు హనుమంతు గౌడ్ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా జరగాల్సిన కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు డివిజన్ ఇన్‌ఛార్జ్‌లకు అప్పగించడం చట్టానికి విరుద్ధమని అన్నారు. అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ నాయకుల ప్రచారం ముందుకు నెట్టడమే ఈ చర్య లక్ష్యమని విమర్శించారు. మునిసిపల్ కార్పొరేషన్ కాలం ముగిసిన తర్వాత మాజీ కార్పొరేటర్లకైనా లేని ప్రోటోకాల్‌ను కాంగ్రెస్ డివిజన్ ఇన్‌ఛార్జ్‌లకు ఎలా ఇస్తారని హనుమంత్ గౌడ్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ఎమ్మెల్యే బాధ్యతను గౌరవిస్తున్నామని, అయితే అధికారులను వాడుకొని రాజకీయ ప్రచారం చేయడం అసహ్యం అన్నారు. క్యాంప్ ఆఫీస్‌లో తీసుకోలేని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తమ ఎమ్మార్వో కార్యాలయంలోనే చెక్కులు పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత రెవెన్యూ అధికారులదేనని గుర్తు చేశారు.

## నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యం -- డాక్టర్ శ్రీనివాసరావు గడ్డం.

**భద్రాచలం, నవంబర్ 18 ( డిడి9 వార్త )**

భద్రాచలం పట్టణానికి చెందిన నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పురుషోత్తపట్నం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నేతాజీ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు గడ్డం మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఆధునాతన వైద్య సదుపాయాలతో భద్రాచలం పట్టణంలో నేతాజీ హాస్పిటల్‌ను స్థాపించినట్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో లాప్రోస్కోపిక్ సర్జరీలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు. లాప్రోస్కోపిక్ సర్జరీలు చేయించుకోవడం వలన తక్కువ నొప్పి, తక్కువ కోత, త్వరగా కోలుకోవడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమ హాస్పిటల్‌లో 24 గంటలు ఆర్థోపెడిక్ మరియు లాప్రోస్కోపిక్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ శ్రీనివాసరావు గడ్డం తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మర్లపాటి. నరసింహ రెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






## సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

- అంతర్గాం జాతర పనులు వేగవంతం చేయాలన్న కలెక్టర్

**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మూరు మూర్ కస్తూర్బా బాలికల హాస్టల్ సహా పరిసర ప్రాంతాలను, గోలివాడ సమ్మక్క-సారలమ్మ దేవతలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దర్శించుకున్నారు. త్వరలో జరగనున్న జాతరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాత్కాలిక రోడ్లు, విద్యుత్, తాగునీరు, పూజా-స్నాన గదులు, మరుగుదొడ్లు వంటి వసతులను శాశ్వతంగా ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. స్థానికుల అభిప్రాయాలు సేకరించి అవసరమైన ఏర్పాట్లను వెంటనే ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి రాజ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, ఎంపీడీవో బైరి వేణుమాధవ్, స్థానిక నాయకులు పెంద్రు హనుమాన్ రెడ్డి, అవుల గోపాల్ యాదవ్, కోలా రామ మూర్తి గౌడ్, పానగంటి సత్యనారాయణ, గిట్ల శంకర్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్ ను పరామర్శించిన భూక్య జంపన్న



**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా, వాజేడు వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన కాటా రవికుమార్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న హాస్పిటల్ చేరుకుని చికిత్స పొందుతున్న రవి కుమార్ ఆరోగ్య పరిస్థితులు డాక్టర్ కి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ తో మాట్లాడి రవికుమార్ కి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి కరపత్రం ఆవిష్కరణ

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ కరపత్రాన్ని పూర్వ పి డి ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కామ్రేడ్ గంగుల దయాకర్ అన్న ముఖ్య అతిథిగా హాజరై ఈనెల 29వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున విప్లవ అభిమానులు సిపిఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి వారసులు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు తరలిరావాలని గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. వివిధ సిపి గ్రూపులలో ఎంతోమంది అమరవీరులు అయినారని వారిని స్మరించుకోవడం కోసం ఈనెల 29న ములుగు జిల్లా కేంద్రానికి తరలిరావాలని గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లక్షలాది ఎకరాల భూములను పోడు భూములను 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కి ఉన్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కామ్రేడ్ గంగుల దయాకర్ అన్నారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి సాంబన్న పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం ములుగు జిల్లా నాయకులు మద్దెల చిరంజీవి, ఆర్టీసీ కార్మిక సంఘ నాయకుడు యాకన్న, కుర్రి ఐలన్న, రాజన్న, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ములుగు జిల్లా నాయకురాలు కామ్రేడ్ ఝాన్సీ, అక్క కవితక్క, జయ స్వరూప, సరోజన పాల్గొన్నారు.



# యువత మేలుకో... మత్తు వదులుకో

- **ఖని డిగ్రీ కాలేజీలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు, అధ్యాపకులు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు "మత్తు వద్దు - ప్రాణాలు ముద్దు", "డ్రగ్స్‌కి నో", "మత్తు రహిత సమాజం మనదే" వంటి నినాదాలు ఘోషించారు. చివరగా అధ్యాపకులు, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు.

# రామగుండం అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

- **ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలి**
- **పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరు పై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (లోకల్ బాడీస్), మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... టీ.యూ.ఐ.డి.ఎఫ్ నిధులను సక్రమంగా వినియోగించి, ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనను ఇంజనీరింగ్ విభాగం నిరంతరం చేస్తూ, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. ఆదాయ వనరులను పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని, నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్సులను సకాలంలో రిన్యూ చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పారిశుధ్యాంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్ రోడ్లపై ఒక ప్లాస్టిక్ కవర్ కూడా కనిపించకూడదు. చెత్త సేకరణ పూర్తిగా షెడ్యూల్ ప్రకారం జరగాలి. నగరం శుభ్రత లోపిస్తే సంబంధిత వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# నషా ముక్త్ భారత్ సాధనకు ప్రజల సహకారం అవసరం

- **డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి: రామగుండం సీపీ**



**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం చేపడుతున్న "నషా ముక్త్ భారత్" కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామిగా నిలవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. సమాజం, ముఖ్యంగా యువతను డ్రగ్స్ ప్రమాదం నుండి రక్షించేందుకు ప్రజల సహకారం అత్యవసరమని ఆయన అన్నారు.

మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బందితో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని సీపీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డ్రగ్స్ యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతాయని, కుటుంబాల్లో తీవ్ర సమస్యలు సృష్టిస్తాయని, సమాజాన్ని దెబ్బతీస్తాయని తెలిపారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

యువతలో అవగాహన పెంచేందుకు స్కూళ్లు, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై నిఘాను మరింత కట్టుదిట్టం చేశామన్నారు. వ్యసనానికి బానిసైన వారిని రిహాబిలిటేషన్ సెంటర్లకు పంపుతూ, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ అందిస్తున్నట్టు వివరించారు.

నషా ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు యువత-ప్రజల సహకారం కీలకమని, డ్రగ్ మాఫియాపై రామగుండం పోలీస్ కమిషనరేట్ మరింత కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, వామన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం వైపు అడుగులు

- **మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ**

**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

"నషా ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనకై రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది క్రియాశీల భాగస్వాములవుతామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ జె. అరుణశ్రీ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండి సమాజాన్ని అప్రమత్తం చేస్తామని ప్రమాణం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "డ్రగ్స్ ఫ్రీ ఇండియా" పోస్టర్లు ప్రదర్శించడంతో పాటు ప్రతిజ్ఞ ధృవీకరణకు క్యూ ఆర్ కోడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, ఏసీ వెంకటేశ్వర్లు, ఆర్డేయో ఆంజనేయులు, ఏసీపీ శ్రీహరి, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సంపత్, పాఠశాల-కళాశాల ప్రిన్సిపాళ్లు, వార్డు అధికారులు, మెప్మా మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# భద్రాచలంలో విశ్రాంత ఉద్యోగుల కోసం లైఫ్ సర్టిఫికెట్ల కేంద్రం ప్రారంభం

- **సకాలంలో సర్టిఫికెట్లు సమర్పించాలి-- ఎస్.టి.ఓ. టి. సుభద్ర**



**భద్రాచలం, నవంబర్ 18 ( డిడి9 వార్త )**

2025 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్ ద్వారా సమర్పించేందుకు వీలుగా, భద్రాచలం ఎస్.టి.ఓ. కార్యాలయం పరిధిలో ప్రత్యేక కేంద్రాన్ని సబ్ ట్రెజరీ ఆఫీసర్ టి. సుభద్ర ఈ రోజు ప్రారంభించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు 2026వ సంవత్సరానికి సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లను నవంబర్ 2025 నుండి ఫిబ్రవరి 2026లోపు తప్పనిసరిగా సమర్పించవలసి ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్.టి.ఓ. సుభద్ర మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పిస్తున్నప్పటికీ, గడువు ముగిసినా సర్టిఫికెట్లు ఇవ్వని వారి సంఖ్య అధికంగా ఉందని తెలిపారు. దీని కారణంగా చివరి నెలలో వారి పింఛన్లు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున, పెన్షనర్లు ఎటువంటి కాలయాపన లేకుండా, నవంబర్ నుండే లైఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో సమర్పించి, తమ పింఛన్లను క్రమంగా పొందాలని ఆమె సూచించారు. ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ, విశ్రాంత ఉద్యోగులు ఎస్.టి.ఓ.సుభద్రను ఘనంగా సన్మానించారు.

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని విశ్రాంత ఉద్యోగులను కోరారు. ఆన్‌లైన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు చేయించుకోవాలనుకునేవారు ఆధార్ కార్డు, పీపీఓ ఐడి నెంబర్, పింఛన్ బ్యాంకు నుండి పడినట్లుగా మెసేజ్ వచ్చే సెల్ ఫోన్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కేంద్రం పాత ఎల్.ఐ.సి. ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడింది.

ఈ శిబిరం కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్. రాజబాబు, టి. శివప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహనరావు, బి. రాజు, దుర్గాప్రసాద్, నాళం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, విశ్రాంత ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు శ్రీమతి ఆర్. హేమలత, ఈ. మణి, అన్నపూర్ణాదేవి, డి. తిరుమలరావు, యాటకాని సత్యనారాయణ, నరసింహారావు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి స్వర్ణ, రజత పతకాలు

- **అశ్వాపురం విద్యార్థిని ఎస్.కె. అమ్రిన్‌ను అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు**



**అశ్వాపురం నవంబర్ 18 ( డిడి9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్.కె.అమ్రిన్ రాష్ట్రస్థాయి క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కళాశాల కీర్తిని పెంచింది. ఈ నెల 14 నుండి 16 వరకు హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడలలో ఆమె జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం, షాట్ పుట్‌లో రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నెల్లూరు శేషు బాబు, అధ్యాపకులు అమ్రిన్ ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ గిరి ప్రసాద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన అమ్రిన్, కళాశాలకు గౌరవం తీసుకొచ్చిందని వారు కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆమె మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషుబాబుతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పొగ మంచుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్

- **శీతాకాలం తీవ్రతతో ములుగు జిల్లాలో రాత్రి, తెల్లవారుజామున గట్టి పొగ మంచు ఏర్పడి రహదారులపై దర్శనమార్గం తీవ్రంగా తగ్గిపోవడంతో ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్**

**డిడి 9 క్రైమ్ బ్యూరో**

జిల్లాలోని ప్రధాన రహదారులపై పొగ మంచు కారణంగా దర్శనమార్గం 10-20 మీటర్లకే పరిమితమవుతోందని, ముందున్న వాహనం కనిపించక డ్రైవర్లు ఒకదానికొకటి ఢీకొనే ఘటనలు ఇటీవల పెరిగినట్లు తెలిపారు. దీనికి తోడు డ్రైవర్ల నిద్రలేమి, రోడ్డు మధ్యలో లైట్లు లేకుండా నిలిపే వాహనాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని ఆయన వెల్లడించారు.

అతను మాట్లాడుతూ, “ఇటీవలి ప్రమాదాలు పరిశీలించినప్పుడు వీటే ప్రధాన కారణాలుగా బయటపడ్డాయి. శీతాకాలంలో ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది” అని హెచ్చరించారు.

**డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు**

ఎస్పీ గారు డ్రైవర్లకు పలు సూచనలు జారీ చేశారు.

— పొగ మంచు అధికంగా ఉన్న సమయాల్లో అవసరం లేని ప్రయాణాలు మానుకోవాలి.

— హెడ్లైట్లు లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లు ఉంటే వినియోగించాలి.

— ముందున్న వాహనానికి సాధారణం కంటే మూడింతలు దూరం పాటించాలి.

— ఆకస్మిక బ్రేకులు వాడకుండా నెమ్మదిగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.

— అత్యవసర పరిస్థితుల్లో తప్ప హాజర్డ్ లైట్లు ఆన్ చేయరాదని తెలిపారు.



**నిద్రలేమితో డ్రైవింగ్ ప్రమాదకరం**

రాత్రివేళల్లో నిద్రలేమి కారణంగా డ్రైవింగ్ చేయడం మద్యం సేవించి డ్రైవ్ చేసినంత ప్రమాదకరమని ఎస్పీ హెచ్చరించారు. దీర్ఘదూర డ్రైవర్లు ప్రతి రెండు గంటలకు 10 నిమిషాల విరామం తీసుకోవాలని సూచించారు.

**రోడ్డు పక్కన వాహనాలు నిలిపేప్పుడు తప్పనిసరిగా భద్రతా చర్యలు**

ప్రధాన రహదారులపై వాహనాలు నిలిపివేయకూడదని, అత్యవసర సమయంలో అంచున పార్క్ చేసి హాజర్డ్ లైట్లు ఆన్ చేయడంతో పాటు 20-30 మీటర్ల దూరంలో ప్రతిబింబించే ట్రైయాంగిల్ ఉంచాలన్నారు. పాదచారులు, బైక్ రైడర్లు కూడా2025 జాగ్రత్తలు తీసుకోవాలి రాత్రివేళ నల్లటి దుస్తులు ధరించకుండా, బైక్ రైడర్లు రిఫ్లెక్టివ్ జాకెట్లు, హెల్మెట్ స్టికర్లు తప్పనిసరిగా వినియోగించాలన్నారు.

**జిల్లా పోలీసులు చేపడుతున్న చర్యలు**

జిల్లాలో రాత్రి ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ బృందాలు నియమించినట్లు, ప్రమాదకర ప్రాంతాల్లో ఓవర్‌స్పీడ్, డ్రంక్ & డ్రైవ్ చెక్కింగ్ ముమ్మరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. రహదారిపై నిలిచిన చెడిపోయిన వాహనాలను తక్షణమే తొలగించాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

అందరూ బాధ్యతతో వ్యవహరిస్తే శీతాకాల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ ప్రజలను కోరుకున్నారు.

# ప్రమాదాల నివారణకే ప్రాధాన్యం: సీపీ అంబర్ కిషోర్ ఝా

- **రాత్రివేళ పర్యవేక్షణ కఠినతరం**



**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

రాత్రి, తెల్లవారుజామున జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రాత్రి 11 గంటల తర్వాత అత్యవసరంలేకుండా ప్రయాణాలు చేయొద్దని ప్రజలను ఆయన కోరారు. రోడ్ల పక్కన, హైవేలు, జంక్షన్ల వద్ద నిర్లక్ష్యంగా వాహనాలు పార్క్ చేయడం ప్రమాదాలకు దారితీస్తోందని, ఇలాంటి వాహనాలపై ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు.

ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణ భద్రత మొదటి ప్రాధాన్యతగా తీసుకుని రాత్రివేళ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు సీపీ స్పష్టం చేశారు.

# అనుభవం ఉన్న వారినే సీనియర్ మేటుగా నియమించాలి

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం, ఇంచెంచెర్వుపల్లి గ్రామస్తులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సీనియర్ మేటు విషయంలో గ్రామసభ నిర్వహించి గతంలో మేటుగా అనుభవం ఉన్నవారు కామ కృష్ణమూర్తి, ఉప్పునుతుల మహేందర్, నునవత్ పృథ్వి రాజ్, చిన్నాల రాజు, కామ అశోక్, ఆగే రాజు సీనియర్ మేట్లకు ప్రస్తుతము ఉపాధి హామీల కూలీగా పనిచేసే వారిని మాత్రమే గ్రామ సభ నిర్వహించి సీనియర్ మేటుగా అవకాశం కల్పించాలని వెంకటాపూర్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. వేరే ఇతరులకు అవకాశం కల్పించకూడదు అని ఇంచెంచెర్వుపల్లె గ్రామస్తులు వెంకటాపూర్ ఎంపీడీవో ఎమ్. రాజు కి వినతి పత్రం అందజేయడం జరిగింది.



# ప్రైవేటు స్కూళ్ళ ఫీజు దోపిడీ ని అరికట్టాలి

- **ప్రభుత్వ మార్గదర్శకాలను బేఖాతరు చేస్తున్న ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు**

**మణుగూరు.నవంబర్18 DD9 వార్త:**

మణుగూరు మండలం లోని ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి ఫీజుల దోపిడీ ని అరికట్టాలి అని సామాజిక సేవకులు కర్నె బాబురావు డిమాండ్ చేశారు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ ఫీజుల పేరుతో ప్రైవేటు స్కూళ్లు ప్రభుత్వ మార్గదర్శకాలను బేఖాతరు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎం ఈ ఓ స్వర్ణజ్యోతికి వినతి పత్రం అందజేశారు. తల్లిదండ్రులకు భారంగా మారిన అధిక ఫీజులను నియంత్రించాలని ఆయన కోరారు.

# గ్రాట్యుటీ సీలింగ్ పెంచాలి

- **సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్**
- **కోల్ ఇండియా–సింగరేణి వెంటనే నిర్ణయం తీసుకోవాలంటూ పిలుపు**



**పెద్దపల్లి, నవంబర్ 18(డీడీ9 వార్త):**

బొగ్గుగని ఉద్యోగులకు గ్రాట్యుటీ సీలింగ్‌ను 25 లక్షలకు పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2024 నుండి, స్టీల్ అథారిటీ 2025 అక్టోబర్ నుండి 25 లక్షల గ్రాట్యుటీ అమలు చేస్తున్న నేపథ్యంలో, కోల్ ఇండియా-సింగరేణి కూడా జులై 2021 నుంచి అమలు చేయాల్సిందేనన్నారు.


గ్రాట్యుటీ యాక్ట్ 4(5) ప్రకారం కంపెనీలు ఉద్యోగులతో ప్రత్యేక ఒప్పందం ద్వారా మెరుగైన నిబంధనలు అమలుచేయవచ్చని, 11వ వేజ్ బోర్డ్ ప్రకారం 25 లక్షలు అమలు చేయడం తప్పనిసరని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులకు అన్యాయం జరగకుండా జేబిసిసిఐ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



# వాజేడు జెడ్పీ హైస్కూల్‌లో నషా ముక్తా భారత్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం

**వాజేడు, నవంబర్ 18 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో 5వ నషా ముక్తా భారత్ అభియాన్ సందర్భంగా మాదక ద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ లఖీస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ— సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలన్నారు. డ్రగ్స్ వ్యక్తి ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికి, చివరికి దేశానికే తీవ్రమైన నష్టం కలిగిస్తాయని చెప్పారు. కల్తీ కల్లు, గంజాయి, అల్ప్రాజోలాం, డైజోపామ్ వంటి మాదక ద్రవ్యాల వాడకం ప్రాణాలకు ప్రమాదకరమని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, ఎ. వెంకటరమణ, రంగు ఆనంద్, పోరిక రవికుమార్, బొగ్గం కుమార్ బాబు, తెల్లం రాజ్యలక్ష్మి, షిండే రాజేష్, కోకిల శ్రీరంగం, జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.




# రమణక్కపేట పట్టా భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై రైతుల ఆందోళన

**మంగపేట, నవంబర్ 18డీడీ9వార్త**

రమణక్కపేట గ్రామంలో పూర్వీకుల నుంచి వారసత్వంగా సంక్రమించిన మా పట్టా భూములపై, ప్రభుత్వం అనుమతించిన పరిమితులను అతిక్రమిస్తూ అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక రైతులు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. రైతుల ప్రకారం, కొమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (125/TM రమణక్కపేట) ప్రభుత్వం సూచించిన హద్దులను పాటించడం లేదని, గిరిజనులకు మరియు ఇతర కులాలకు పని కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని పక్కన పెట్టి, భారీ యంత్రాలతో మా పట్టా భూములలో 30-40 అడుగుల లోతు వరకు ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులు ఈ అక్రమ తవ్వకాలపై ప్రశ్నించడానికి వెళ్లినప్పుడు, తమపై దాడులకు పాల్పడి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. రైతుల ఆరోపణలు ఇలా ఉన్నాయి ప్రభుత్వం నిర్ణయించిన క్వారీ పరిమితిని విస్మరించి పట్టా భూముల్లోనే భారీ యంత్రాలతో తవ్వకాలు 30-40 అడుగుల లోతు వరకు ఇసుక తీయడం వల్ల భూములు పూర్తిగా పాడైపోయే పరిస్థితి రైతులు ప్రశ్నిస్తే, దాడులు చేసి బెదిరింపులకు పాల్పడటం TGMDCL నిర్ణయించిన స్టాక్ పాయింట్ ప్రక్రియను పాటించకపోవడం ఇసుకను ట్రాక్టర్లతో కాకుండా, పెద్ద ఎక్స్కవేటర్లు, లోడర్లు వాడటం ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యకలాపాలను పట్టించుకోకపోవడం రైతులు పేర్కొన్నదేమిటంటే మా పూర్వీకుల భూములు ఇలా పోతే, మా వంద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వమే హస్తక్షేపం చేసి, సర్వే చేసిన అసలు పరిమితుల్లోనే తవ్వకాలు జరగాలి. అక్రమ తవ్వకాలతో భూములు కోల్పోతున్న రైతులు చింతలపెల్లి సాంబశివరావు పెద్దబోయిన ముకుందరావు మునిగల కృష్ణమూర్తి, కంపేర్ల దయాకర్ మంచెర్ల నరహరి మాచర్ల చంద్రరావు తోకల జోజబాబు గుమ్మల శ్రీనివాసరావు తోకల పెద్దబాబు ఈ రైతులు కలసి ఈ అక్రమ కార్యకలాపాలను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ, వారిని అడ్డుకుని ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు.





## నూతన విద్యా విధానం రద్దు అయ్యే వరకు

# టీఎస్ యుటిఎఫ్ పోరాటం ఆగదు

- **టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్**
- **ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 12 వ మండల మహాసభలు**
- **నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**





**బోనకల్,నవంబర్ 18,(డీడీ9 వార్త):**

కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానం రద్దు అయ్యే వరకు టీఎస్ యుటిఎఫ్ పోరాటాలు నిర్వహిస్తుందని, శాస్త్రీయ విధానాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం ఆశాస్త్రీయ విద్యా విధానాన్ని తీసుకువస్తుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ విమర్శించారు. మండల పరిధిలోని రామినూతల గ్రామంలో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ 12 వ మండల మహాసభ ఆ సంఘం మండల అధ్యక్షుడు గార్లపాటి చిన్న రంగారావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా జానకిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొండెల శ్రీనివాస్ కుమార్ టీఎస్ యుటిఎఫ్ పథకాన్ని ఎగరవేశారు. అనంతరం మహాసభ జరిగింది. మహాసభ తొలుత అమరవీరులకు సంతాపం ప్రకటించింది. ఈ మహాసభలో రంజాన్ అలీ మాట్లాడుతూ బోనకల్ నుంచి ఎంతోమంది నాయకులు రాష్ట్ర, దేశ స్థాయికి ఎదిగారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని టీఎస్ యుటిఎఫ్ పోరుబాట నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై నికరంగా నిలబడి పోరాటాలు చేస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ మాత్రమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానము వలన భవిష్యత్తులో ఉద్యోగులకు పెన్షన్ వచ్చే అవకాశం లేదన్నారు. గత ఏడాది డీఎస్సీ ద్వారా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చిన రోజు నుంచే జీతం ఇవ్వకపోతే టీఎస్ యుటిఎఫ్ పోరాటం చేసి అది సాధించింది అన్నారు. సిపిఎస్ విధానం చాలా ప్రమాదకరమన్నారు. పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పారుబాట పట్టారన్నారు. రాబోయే కాలంలో పెన్షన్ వచ్చే అవకాశం కూడా లేదన్నారు. జీతాల కోసం పోరాటాలు చేయవలసిన పరిస్థితి కూడా ఏర్పడే అవకాశం ఉందన్నారు. విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలంటే గతంలో ఆయా రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకునేదని కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు. విద్యా విధానంలో శాస్త్రీయ విధానాలకు బదులుగా మతతత్వ విధానాలను, ఆశాస్త్రీయ విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సైంటిస్టులను, శాస్త్రవేత్తలను కూడా తప్పుపడుతుందన్నారు. ఐదు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ విధానము వలన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నష్టమని టీఎస్ యుటిఎఫ్ వాదించింది అన్నారు, కానీ నేడు బిజెపి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి తాము ఎంతో గొప్ప చేశామని చెబుతుందన్నారు. ఈ విషయాన్ని ఆనాడే టీఎస్ యుటిఎఫ్ స్పష్టం చేసింది అన్నారు. విద్యారంగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా నాణ్యమైన విద్యను ఎలా అందించాలని ఆయన ప్రశ్నించారు. నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించాలంటే ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ కోసం ఉద్యోగులు తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందని, మరికొందరు మృతి చెందారని అన్నారు. ఇటువంటి పరిస్థితిని అధిగమించాలంటే పోరాటాలే పరిష్కారం మార్గం అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, పూర్వ జిల్లా కార్యదర్శి పి విజయలక్ష్మి, పూర్వ మండల సీనియర్ నాయకులు నీలం లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జి శ్రీనివాస్ కుమార్ సీనియర్ జిల్లా నాయకులు సద్దా బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉలిక్కిపడిన ములుగు ఏజెన్సీ!!

- అడవుల్లోతుపాకుల అలజడి,
- పచ్చని అడవుల్లో రక్తపు టేరులు,,
- మావోయిస్టు పార్టీకి బారీ మూల్యం,,
- గొలుకోలేని ఎదురుదెబ్బమర చిపోలేని నెత్తురుబాకీ,,



**ఏటూరునాగారం బ్యూరో క్రైం నవంబర్ 18 (డి డి 9వార్త)**

మావోయిస్టు కేంద్రకమిటి మిలట్రీ చీప్ మడవి హిడ్మా మరో అయిదుగురు ఎన్ కౌంటర్ కావడం ములుగు ఏజెన్సీ ఉలికిపడుంది,ఏజెన్సీగ్రామాలు నక్సల్స్ కు ఆయువుపట్టగా నిలిచాయి ,కాని కొన్నేండ్లుగా ఇన్ పార్మర్ వ్యవస్థను పెంచి వరుస ఎన్ కౌంటర్లు చేసినవిషయం విదితమే, మావొయిస్టుల మకాంను కొన్నేంట్లుగా ములుగెజిల్లాలోని సరిహద్దుప్రాంతమైన వెంకటాపురం సమీపంలోని కర్రెగెట్టలు అనువుగా మారాయి ఆ గుట్టలను కూడ మొహరించి అనువనువున గాలించారు, వేలాదిమంది నాలుగురకాల బలగాలు అడవుల్లోనె ఉండేది, గాలికి కూడదొరకని హిడ్మా ఆచూకి పోలీసులకు చిక్కడం వెనుక అంతర్యం ఏమిటొ ఉందనె సందేహాలు వెలువెత్తు తున్నాయి, గాలిని కూడ హిడ్మానమ్మదని తెలంగారాష్టవ్యాప్తంగా తెలసిన విషయమె, కాని హిడ్మా నీడదొరకనిది లొంగిపోయిన నేతలకు కూడతెలువదు, మావొయిస్టు పార్టీ కేంద్రకమిటి నేతలు కలువాలంటెనె వారంముందు హిడ్మ అంగరక్షకులను కలిసి మాట్లాడి ఏ పి టి అడిగాలని ఆ పార్టీ లొంగిపోయిన నేతల్లొ ఒకరు తెలిపారు, కాని ఏకంగా హిడ్మా ఎన్ కౌంటర్ కావడం, రక్షక దళం కూడ హతమవ్వడం వెనుక అంతర్యం ఏదో ఉందనే అనుమానాలు వెలువెత్తు తున్నాయి, మిగిలిన మావోయిస్టు కేంద్రకమిటి నేతలు ప్రకటన విడుదల చేస్తెగాని తెలవదని సర్వత్ర అంటున్నారు, ఎన్నోఎన్ కౌంటర్లనుంచి తప్పించుకుని పోలీసులకు, చత్తీష్ గడ్ ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగామారాడు, డెంగ్యూవస్తె పోలీసు నిర్బందం ఉండగా ఎడ్లబండిలొ వేసుకుని పైనుంచి ఎండుగడ్డి వేసికనిపించ కుండా ములుగుజిల్లాలోని ఓ గ్రామానికి గోదావరి దాటొచ్చి మెరుగైన వైద్యంచేయించుకుని తిరిగి ఎడ్లబండిలోనె వెల్లినట్లు అప్పట్లొ అన్నారు, అలాంటి హిడ్మా ఎన్ కౌంటర్ లొ మృతిచెందడం అనుమానాలకు తావిస్తుందంటున్నారు.



## మాదకద్రవ్యాల పై సామూహిక ప్రతిజ్ఞ

**ఏటూరు నాగారం నవంబర్ 18(డిడి9 వార్త)**

ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేదికగా మాదకద్రవ్యాల ప్రతిభంధక విభాగం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కమిషనరేట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు"మాదకద్రవ్యాల నిరోధకం పై విద్యార్థులు మరియు అధ్యాపకులచే సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంను నిర్వహించటం జరిగింది."ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సెన్స్ గా ఎ.శ్రీనివాస్ (సి ఐ) మరియు రాజేష్ కుమార్(ఎస్ ఐ), టి వి. ఆర్ సూరి(ఎస్ ఐ మంగపేట), బాలుర హాస్టల్ వార్డెన్ వెంకటేష్,హాజరై మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో యాంటీ డ్రగ్స్ సెల్ కన్వీనర్ సి హెచ్ .వెంకటయ్య, కనీస్ ఫాతిమా, సంపత్,రమేష్, రాజశేఖర్ భావన, శ్రీధర్, భాస్కర్, భారతి, శ్రీకాంత్ అధ్యాపకేతర బృందం, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జన్మదినం..చాటిన సేవా గుణం

- గాదంశెట్టి కుటుంబ సేవలు ప్రశంసనీయం: బివిఎస్ఎల్ఎన్




**చర్ల, నవంబర్ 18 ( డిడి 9 వార్త )**

వనవాసీ కొమరం భీమ్ విద్యార్థి నిలయం లో మంగళవారం చర్లకు చెందిన వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావుప్రసన్న లక్ష్మి కుటుంబ సభ్యులు వనవాసీ విద్యార్థులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయ గౌరవ అద్యక్షులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. నర్సింహారావులక్ష్మి ప్రసన్న దంపతుల కుమార్తె సాఫ్ట్ వేర్ ఉద్యోగిని లక్ష్మి నర్సింహ దివిత జన్మదినం సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయ విద్యార్థులకు రగ్గులు, స్వీట్స్, పండ్లు, కార అందచేసారు. మంగళవారం స్ధానిక విద్యార్ధి నిలయంలో నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు మాట్లాడారు. గాదంశెట్టి నర్సింహారావులక్ష్మి ప్రసన్న దంపతులతో పాటు వారి కుమారుడు, అమెరికా లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి నరసింహ దేవ, కుమార్తె దివితలు సేవా గుణం కల వారని ప్రశంసించారు. గత కొన్నేల్లుగా ఇక్కడి విద్యార్ధుల అవసరాలు తెలుసుకొని నిలయం కు కావాల్సిన వస్తువులను అందచేసి దాతృత్వం చాటుకున్నారని అన్నారు. గత ఏడాది నర్సింహదేవా మొదటి వేతనంను అందించి బీరువా, కిటికీ గ్రిల్స్, మూడు క్వింటాల్ల బియ్యం, విద్యార్ధులకు పరుపులను అందచేసిన విషయాన్ని గుర్తుచేసారు. అదే బాటలో కుమార్తె పయనించి నేడు ఆమె జన్మదినం సందర్భంగా రగ్గులను అందించడం హర్షనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే మార్గంలో పయనించి పేద విద్యార్ధుల చదువులకు సహకరించి వారి ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, గాదంశెట్టి నర్సింహారావు పాల్గొన్నారు.



## మిరప తోటలను పరిశీలించిన వైరా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు

- పాల్గొన్న వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు
- మిరప తోటలకు ఆశించే చీడపీడలపై రైతులకు అవగాహన

**బోనకల్,నవంబర్18,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని మిరప తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుచరిత దేవి,పావని ,చైతన్య ఉద్యాన శాఖ అధికారి ఏ విష్ణు, ప్రస్తుత పరిస్థితుల్లో మిరపలో కొమ్మ ఎండు తెగులు, వేరుకుళ్ళు తెగులు, నల్ల తామర పురుగులు ఆశించడం జరుగుతుందన్నారు.కొమ్మ ఎండు తెగులు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ లేదా ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ వంటి మందులతో పాటుగా ప్లాంటోమైసిన్ కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. వేరు కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి కల్చర్ను వాడాలని సూచించారు.ట్రైకోడెర్మా విరిడి ని ఎటువంటి ఎటువంటి రసాయనక ఎరువులతో కలపకూడదు. లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందులను ప్లాంటోమైసిన్ కలిపి మొక్క యొక్క వేర్లు తడిచే విధంగా భూమిలో పోయాలని సూచించారు. నల్ల తామర పురుగులు గత మూడు నాలుగు సంవత్సరాలుగా నల్ల తామర పురుగులు మిరపలో ఆశించడం జరుగుతుంది, ఈ పురుగు యొక్క ఉధృతి ఇప్పుడిప్పుడే గమనించడం జరుగుతుంది. కావున నల్ల తామర పురుగుల నివారణకు వేప నూనెతో పాటుగా థాయోమిథాక్షం లేదా ఇమిడక్లోప్రిడ్ +ఫిప్రోనిల్ 40 శాతం లేదా ఫిప్రోనిల్ 80% వంటి మందులను వేప నూనెతో పాటు కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే మొక్కకు సూక్ష్మ పోషకాలు ముఖ్యంగా బోరాన్, మెగ్నీషియం 15 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి వినయ్,మధిర మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్,వ్యవసాయ విస్తరణ అధికారులు హుస్సేన్ వ్యవసాయ జిష్ణు, గురుమూర్తి మిరప రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొగ మంచు పట్ల వాహన దారులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటాపురం

**నవంబర్ 18 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

శీతాకాలం లో వెంకటాపురం మండలంలోని వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తెల్లవారుజామున మరియు సాయంత్రం రహదారులపై దట్టమైన పొగ మంచు ఏర్పడుతుంది. పొగ మంచుతో కూడిన వాతావరణం లో ప్రయాణించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఉదయం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు మరియు రాత్రి 10 గంటల తర్వాత అవసరం లేని ప్రయాణాలు మానుకోవాలని, వాహనాలకు హై భీం లైటింగ్ మరియు ఫాగ్ లాంప్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని, వాహనదారులు ప్రధాన రహదారుల మధ్యలో పార్కింగ్ చేయరాదు అని అత్యవసరమైనప్పుడు రహదారి అంచున పార్కింగ్ చేసి పార్కింగ్ మరియు హజార్డ్ లైట్లు ఆన్ చేయాలని, ముందున్న వాహనం నుండి సాధారణం కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం (సేఫ్టీ డిస్టెన్స్) పాటించాలని రహదారి దాటేటప్పుడు రెండు వైపులా పరిశీలించి దాటండి ఆకస్మికంగా రోడ్డుపై రావద్దు. కావున శీతకాలంలో పొగ మంచుతో కూడిన వాతావరణం లో రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్.ఐ కొప్పుల తిరుపతి రావు పేర్కొన్నారు.







# తమ్మిడి కుంట వద్ద భారీ మానవ హారం

- **సుమారు ఏడు వేల మందితో కార్యక్రమం**
- **పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు స్థానిక నాయకులు**
- **జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చైతన్య యాత్ర**
- **చెరువులు కాపాడితేనే భవిష్యత్ కాపాడతాం**
- **-పిఏసి చైర్మన్ & ఎం ఎల్ ఏ అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,నవంబర్ 18,(డిడి9 వార్త):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చెరువుల పునరుద్ధరణ మరియు పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు హైడ్రా సంస్థ చేపడుతున్న చెరువుల అభివృద్ధి చర్యలకు కృతజ్ఞతగా తమ్మిడి కుంట వద్ద మానవ హారం ఏర్పాటు చేశారు సుమారు 7,000 మంది విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని చెరువుల ప్రాధాన్యాన్ని ప్రజలకు చాటిచెప్పారు.పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు పర్యావరణానికి, భూగర్భ జలాల నిల్వకు, స్థానిక జీవవైవిధ్యానికి ప్రాణాధారమని, వాటి సంరక్షణలో ప్రజలు ఇలాంటి కార్యక్రమాలతో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా చైర్మన్ శ్రీ సామ రామ్మోహన్ రెడ్డి గారు ,అధ్యాపకులు,విద్యార్థులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## హెచ్ఐవి,క్షయ,సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు

**బోనకల్,నవంబర్18,(డిడి9 వార్త):**



మండల పరిధిలో రావినూతల గ్రామంలో సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది,వైఆర్జీ కేర్ సంస్థ సూపర్వైజర్ కే నందిని మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలనీ తెలిపారు ,ముఖ్యంగా హెచ్ఐవి క్షయ వ్యాధులు త్వరగా ప్రభులుతున్నందున వీటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు,సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల హెచ్ఐవి వస్తుందని కలుషిత రక్తాన్ని ఎక్కించడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల తల్లిదండ్రుల నుంచి పుట్టబోయే బిడ్డలకు హెచ్ఐవి వస్తుందని కొద్దిపాటి అవగాహనతో వ్యాధిని ముందుగానే నిర్మూలించ వచ్చని తెలిపారు,రోగులు ఏఆర్టి సెంటర్ విడిగా పరీక్షలు చేయించుకొని మందులు వాడాలి. 18 సంవత్సరాలు నిండిన యువకులు ట్రక్కు డ్రైవర్లు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ పంచాయతీ సెక్రెటరీ డి వినోద్,లింక్ వర్కర్ కొల్లి ప్రభాకర్ రావు ఎర్రుపాలెం లింక్ వర్కర్ సుశీల,ఆశ వర్కర్ల కృపారాణి పద్మ కుమారి అంగన్వాడి సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్ల ఇరువైపులా వాహనాలు నిలపరాదు

- **పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ హెచ్చరిక**

**గోవిందరావుపేట, నవంబర్ 19, (డిడి9 వార్త):**

మండల పరిధిలో రోడ్లకు ఇరువైపులా నిలిపి ఉన్న వాహనాలపై ఈ రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ గారు సంబంధిత డ్రైవర్లకు ఫైన్లు విధించారు. శీతాకాలం కారణంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో పాటు, ఉదయం వేళల్లో పొగమంచు దట్టంగా కమ్ముకుంటుందని, ఈ సమయంలో రోడ్ల ఇరువైపులా పార్క్ చేసిన వాహనాలు ఎదురుగా వచ్చే వాహనాలకు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందని ఎస్ఐ కమలాకర్ గారు తెలిపారు. “పొగమంచు సమయంలో రహదారులపై పార్కింగ్ చేయడం అత్యంత ప్రమాదకరం. ముఖ్యంగా కాంతి తక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రైవర్లు ముందున్న గుర్తించలేని పరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి రోడ్లపై వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలపరాదు” అని ఆయన సూచించారు.



## ఎక్స్లెంట్ స్కూల్లో గిరిజన & విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

**- మట్టపల్లి విద్యా సాగర్**

**మణుగూరు,నవంబర్ 19, (డిడి9 వార్త):**

గిరిజన ప్రాంతమైన మణుగూరు లోని బాంబే కాలనీ ఎక్స్లెంట్ ఇంగ్లిష్‌మీడియం హై స్కూల్ నందు గిరిజన చట్టాలు విద్యా హక్కు చట్టం అమలుచేయాలని సామాజికవేత్త మట్టపల్లి విద్యా సాగర్ బుధవారం ఎక్స్లెంట్ స్కూల్ డైరెక్టర్ యూసుఫ్ షరీఫ్ ని కోరారు అదేవిధంగా మణుగూరు మండలంలోని అన్ని ప్రేవేట్ స్కూల్ ఇలాగే అమలుచేయాలని వినతి పత్రాలు సంబంధిత అధికారులకు ఇవ్వడంజరిగింది అని ఈ సందర్భంగా తెలిపారు

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పరీక్షలో వేర్పుల జేసీత కు గోల్డ్ మెడల్

**వైరా, నవంబర్ 18, (డిడి9 వార్త):**

వైరా శాంతినగర్ లోని మేరీ ఇమాక్యులేట్ హై స్కూల్ నందు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ నిర్వహించిన రాత పరీక్షలో నాలుగో తరగతి గణితం శాస్త్రంలో వేర్పుల జేసీతకు మెరిట్ అవార్డును,గోల్డ్ మెడల్ ను ప్రిన్సిపాల్ యమున, కరస్పాండెంట్ మీన అందజేశారు.స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువులో ముందుండాలని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఉన్న స్థానంలోకి వెళ్లాలని మా స్కూలు ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులకు తోడ్పడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కృషి హర్షణీయం

- **సంతోషం వ్యక్తం చేసిన మున్నూరుకాపు సంఘం నేతలు**

మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం వద్ద గల రైతు వేదిక ఎదురుగా నిర్మిస్తున్న మున్నూరుకాపు సంక్షేమ సంఘ కళ్యాణ మండప నిర్మాణ పనులను మున్నూరుకాపు సంఘ కార్యదర్శి గాండ్ల సురేష్ పరిశీలించారు. నిర్మాణ పనులు వేగంగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మున్నూరుకాపు సమాజానికి ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణ మండప నిర్మాణ పనులను త్వరితగతిన జరిగే విధంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి చేస్తున్నారని తెలిపారు.